

కాలూరులోని మినీ ట్యాంక్‌బండ్



ఆహ్లాదకరంగా మినీ ట్యాంక్‌బండ్

- కాలూర్ పెద్దచెరువుపై నిర్మాణం
- సుమారు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన నుడా

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని కాలూర్ గ్రామం (డివిజన్ 1)లోగల పెద్ద చెరువు వద్ద నిర్మించిన మినీ ట్యాంక్‌బండ్ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతోంది. నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(నుడా) ఆధ్వర్యంలో సుమారు రూ.80 లక్షల వ్యయంతో మినీ ట్యాంక్‌బండ్‌ను నిర్మించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టగా, నిధులు కొరత ఉంటే అప్పటి రూరల్ ఎమ్మెల్యే తన సొంత నిధులను కేటాయించి రెండేళ్ల క్రితం పనులు పూర్తిచేయించారు.

ఆధ్యాత్మికం.. ప్రశాంతత..

కాలూర్ మినీ ట్యాంక్‌బండ్‌ను సందర్శించడానికి గ్రామంతోపాటు జిల్లావాసులు తరలివస్తున్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న అందమైన మొక్కలు, చెట్లు, చుట్టూ పచ్చని వాతావరణం, పెద్దచెరువు అందాలను చూస్తూ కుటుంబ సమేతంగా ప్రజలు ప్రశాంత సమయాన్ని గడుపుతున్నారు. అలాగే ఈ ట్యాంక్‌బండ్‌పై శివాలయం, పెద్దమ్మ తల్లి ఆలయాలు ఉండటంతో ఆధ్యాత్మికంగాను ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. అలాగే ట్యాంక్‌బండ్ చుట్టూ వేసిన అందమైన పేయింటింగ్ చిత్రాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ సంస్కృతిని తెలిపేలా బతుకమ్మ విగ్రహం, ఇతర చిత్రాలు ఏర్పాటు చేశారు. అలాగే వివేకానంద విగ్రహం కూడా ఉంది. ఈ మినీ ట్యాంక్‌బండ్‌ను ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఎక్కువగా సందర్శిస్తున్నారు. ప్రశాంత వాతావరణం ఉండటంతో పలువురు ఇక్కడ వాకింగ్‌తోపాటు వ్యాయామం కూడా చేస్తున్నారు.


ఆకట్టుకుంటున్న పెయింటింగ్


మినీ ట్యాంక్‌బండ్‌పై ఉన్న పెద్దమ్మ ఆలయం

ఎంతో ఉపయోగకరం..



కాలూరు గ్రామంలోని మినీ ట్యాంక్‌బండ్‌ను నిత్యం ఎంతోమంది సందర్శించడానికి వస్తుంటారు. ఇక్కడ ప్రశాంత వాతావరణంతో పాటు ఆధ్యాత్మికంగా రెండు ఆలయాలు ఉన్నాయి. ప్రజలు సేద తీరడానికి, ప్రశాంతతకు మినీ ట్యాంక్‌బండ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. – భీమన్న, కాలూరు

గ్రామానికి గర్వకారణం..



మినీట్యాంక్‌బండ్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి సేదతీరుతుంటారు. అదేవిధంగా సీనియర్ సిటీజన్లు ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం చేయడానికి వస్తుంటారు. కాలూరు గ్రామానికి మినీ ట్యాంక్‌బండ్ ఉండడం ఎంతో గర్వకారణం. – ఎర్రన్న, కాలూరు

క్లుప్తంగా

పని చేసిన వారికి గుర్తింపు



సిరికొండ: కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా వస్తుందని, అందుకు తానే ఒక ఉదాహరణ అని తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తన సొంత గ్రామమైన సిరికొండకు మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాహెర్‌ను పార్టీ నాయకులు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పార్టీ శ్రేణులు పాటుపడాలన్నారు. పార్టీ నాయకులు బాకారం రవి, బాలనర్సయ్య, ఎర్రన్న, గంగాధర్, నర్సారెడ్డి, బాలరాజ్‌నాయక్, శివాజీ, నర్సింగ్, లియాఖత్‌అలీ, రమేష్, గంగారెడ్డి, నరేష్, భూషణ్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, లింగం, బన్నాజీ, రాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రసాద్, దాసు, ఆసిఫ్, అంబర్‌సింగ్, రాంరెడ్డి, దశరథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి



ధర్పల్లి: పల్లెల్లో పారిశుధ్యంపై దృష్టిసారించాలని డీపీవో తరుణ్ అధికారులకు సూచించారు. మండలంలోని దుబ్బాక, ధర్పల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలను, నర్సరీలను పరిశీలించారు. నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పన్నులను వందశాతం వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రాజేష్ జీపీ సెక్రెటరీలు సైపుద్దీన్, రాజ్ కుమార్ ఉన్నారు.

పరిశుభ్రతపై అవగాహన




నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామంలో జిల్లా కేంద్రానికి చెందిన గిరిరాజ్ కళాశాల విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం(జాతీయసేవా పథకం) నాలుగో రోజు మంగళవారం కొనసాగింది. ఈసందర్భంగా విద్యార్థులకు పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటరమణ, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

'నిజామాబాద్ బార్' నామినేషన్స్ ప్రారంభం



ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మంగళవారం అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది మామిల్ల సాయిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి పెండెమ్ రాజు, శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పదవికి వసంత్ రావు, బాలరాజ్, సంయుక్త కార్యదర్శిగా సురేష్ జోసెఫ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నేడు నామినేషన్ పత్రాల సమర్పణకు చివరి రోజు కావడంతో మరికొందరు న్యాయవాదులు నామినేషన్లు వేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు అమిదాల సుదర్శన్, నారాయణ దాసు నామినేషన్లను స్వీకరించారు.

గడ్కోల్‌లో వైద్య శిబిరం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రేస్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ ప్రద్యుమ్నరెడ్డి, సీనియర్ జనరల్ ఫిజిషియన్ రవీంద్రనాథ్‌లు రోగులకు వైద్య సేవలు, ఉచితంగా మందులను అందజేశారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు రామకృష్ణ, దేవరాం, గోదావరి, రమ, రమేష్, దామోదర్, లింబాద్రి, బాబన్న, అనీస్, జమున, పుష్పలత, రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పని చేయాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో పారిశుధ్య పనుల పరిశీలన


నగరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

సుభాష్‌నగర్: మున్సిపల్ అధికారులు, కార్మికులు చిత్తశుద్ధితో పని చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరంలోని దుబ్బ, నాందేవ్‌వాడ ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. జోన్–1లో పారిశుధ్య కార్మికుల హాజరు, మున్సిపల్ రికార్డులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 43, 36 డివిజన్లలో పర్యటించి కార్మికుల పని తీరు, చెత్త సేకరణ, డ్రెయినేజీలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జోన్–1లో 180మందికిపైగా కార్మికులు పని చేస్తున్నారని, కానీ 126 మంది మాత్రమే హాజరైనట్లు రికార్డుల్లో ఉందన్నారు. కార్మికులందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని జోన్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే మిగతా జోన్లలో కూడా పర్యటిస్తానని తెలిపారు. నగర శానిటేషన్ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, తప్పు చేసే అధికారులను క్షమించేది లేదని హెచ్చరించారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, వార్డు సిబ్బంది ఉన్నారు.

నోటి శుభ్రతపై నిర్లక్ష్యం వద్దు

- నిత్యం రెండ్లు సార్లు బ్రష్ చేయాలి
- దంతవైద్య నిపుణుల సూచన
- నేడు వరల్డ్ ఓరల్ హెల్త్ డే

నిజామాబాద్‌నాగారం: నోటి శుభ్రతపై నిర్లక్ష్యం వహించొద్దని దంత వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. నోరు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని సూచిస్తున్నారు. నేడు (మార్చి 20) ప్రపంచ ఓరల్ హెల్త్ డే (ప్రపంప నోటి ఆరోగ్య దినోత్సవం). నోటి పరిశుభ్రత, నోటి ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించడానికి ప్రతియేటా ఈ దినోత్సవం నిర్వహిస్తుంటారు. ఈసందర్భంగా వైద్యులు పలు సూచనలు తెలిపారు.

దంతాల శుభ్రతలో జాగ్రత్తలు..

దంతాలు, చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటే ముఖ సౌందర్యం పెరుగుతుంది. కొందరికి దంతాలు, చిగుళ్లకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నా పట్టించుకోరు. దంతాలు ఆరోగ్యంగా లేకపోతే చిగుళ్ల దెబ్బతినే ప్రమాదం ఉంది. దీంతో రక్తస్రావం జరగడంతోపాటు దంతాలు ఊడిపోతాయి.

- దంతాలను ఆరోగ్యంగా ఉంచడానికి రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలి.
- ఏదైనా తిన్న తర్వాత నోటిని నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల పంటిలో చిక్కుకున్న ఆహారం బయటకు పోతుంది.
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.
- టూత్‌పేస్ట్, టూత్‌బ్రష్‌లను మన్నికైనవి వాడాలి
- చాక్లెట్లు, చిప్స్, తీపి పదార్థాలు ఎక్కువగా తినకూడదు. ఇవి పళ్లను పాడుచేస్తాయి.

పాలపదార్థాలు తీసుకోవాలి..



దంతాలను బలోపేతం చేయడానికి చేపలు చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందులో అనేక రకాల పోషకాలు లభిస్తాయి. ఇది లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తుంది. దంతాలను శుభ్రపరుస్తుంది. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను చేర్చాలి. వీటిలో క్యాల్షియం, విటమిన్ –సి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. – ప్రతాప్‌నాయక్, డెంటల్ సర్జన్, నిజామాబాద్

కమ్మలు రాజకీయంగా ఎదగాలి



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కమ్మ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలని, కమ్మలు రాజకీయంగా ఎదగాలని తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్య వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్ రావు అన్నారు. మండలంలోని ధర్మా రం(బి)లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వివిధ సామాజిక వర్గాలకు సంబంధించి 16 కార్పోరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. అందులో కమ్మ కార్పొరేషన్ లేక పోవడంతో తాము ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన సీఎం వెంటనే కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. నాయకులు రామకృష్ణ, నాయు డు అంజనేయులు, నాగేశ్వరరావు, పున్నారావు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. పార్టీ నాయకులు బాలరాజ్‌నాయక్, రూప్‌సింగ్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలో విద్యుత్ మరమ్మతులు చేపట్టడంతో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ టౌన్–2 తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంఠేశ్వర్ బైపాస్ కంటేశ్వర్ టెంపుల్ చంద్రశేఖర్ కాలనీ ప్రాంతాలలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి చిత్రం..


ఫారెస్టు ఆఫీస్ సమీపంలోని రోడ్డుపై నిలిపిన పొక్లెయినర్లు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

నగరంలోని ఫారెస్టు ఆఫీస్ వద్దరోడ్డుపైనే పొక్లెయినర్లను ఇష్టారీతిగా పార్కింగ్ చేశారు. అసలే రోడ్డు ఇరుకుగా ఉండటం, మూలమలుపు సైతం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు స్పందించి, రోడ్డుపై పార్కింగ్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

బాధిత రైతులను ఆదుకుంటాం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన


సుద్దులం గ్రామంలో నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి


నల్లవెల్లిలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి/ఇందల్వాయి: అకాల వర్షాలు, వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులందరినీ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. డిచ్‌పల్లి మండలం సుద్దులం, కొరట్‌పల్లి, యానంపల్లి, ఇందల్వాయి మండలం నల్లవెల్లి, డొంకల్, మేఘ్యా నాయక్ తండాల్లో ఇటీవల అకాల వర్షాలు, వడగళ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయి. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మంగళవారం పర్యటించి, పంటలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులందరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులకు పంటలకు బీమా సౌకర్యం లేకుండా పోయిందని విమర్శించారు. రూరల్ నియోజకవర్గంలో సుమారు 4వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో పంట నష్టం, రైతుల వివరాలు పక్కాగా సేకరించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మునిపల్లి సాయారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, ఇమ్మడి గోపి, రాంచందర్‌గౌడ్, పాలసాని శ్రీనివాస్, కంచెట్టి గంగాదర్, భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, వినోద్, రాఘవరెడ్డి, వినయ్, లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, భూషణ్, నారాయణ, నవీన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రాజు, సుధాకర్, కర్సం మోహన్ ఉన్నారు.

ఘనంగా పోషణ్ పక్వాడ్



నిజామాబాద్‌నాగారం: నగరంలోని చంద్రశేఖర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ్ కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన్న, వెల్‌బేబి షో నిర్వహించారు. అర్బన్ సీడీపీవో సౌందర్య, హెల్త్ అధికారి సౌమ్య సులోచన, సూపర్‌వైజర్ నందిని, లక్ష్మి, స్వర్ణ, లలిత, రమ, గంగుబాయి, అనిత, శ్రీదేవి, శివానంద, సుమలత, విజయలక్ష్మి, గిరిజ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	67,200	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	61,975		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రేమలు (తెలుగు) - 1.30, 4.40, గామి (తెలుగు) - 4.30, 10.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.40, భీమా (తెలుగు) - 1.40, 4.30, 7.40 యోధ (హిందీ) - 10.40
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	యోధ (హిందీ) - 10.10, 1.10, 10.10, పరతులు వర్ధిసాయి - 4.10 ఇట్ట కిట్ట (గుజరాతీ) - 7.10
స్క్రీన్-2	కుంగ్ ఫూ పాండా (ఇంగ్లీష్)-12.05, 2.25, 8.00 ప్రేమలు - 4.45 రజాకార్ (తెలుగు) - 10.20
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.25, 7.20 సైతాన్ (హిందీ) - 1.35 లంబసింగి (తెలుగు) - 4.35, బస్తర్ (ది నక్సల్ కథ) 10.30
స్క్రీన్-4	తంత్ర (తెలుగు) - 10.30 బస్తర్ (ది నక్సల్ కథ) 1.25, భీమా (తెలుగు) 4.15, సైతాన్ (హిందీ) - 7.20 ప్రేమలు - 10.15
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	తంత్ర (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)

సంక్షిప్తం

డైట్ క్యాలెండర్, పుస్తకాల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: నాగారంలోని డైట్ కళాశాలలో మంగళవారం డైట్ క్యాలెండర్, పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. డైట్ క్యాలెండర్ కమిటీ సభ్యులు సంజీవరావు, వెంకటేశ్వరరావు, దీరజ్, అరవింద్. పద్మనాభం, సోహెల్ రవి, మహేశ్వర్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు రిపోర్టుపై వర్క్‌షాప్



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రాజెక్టు రిపోర్ట్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ రామకృష్ణ హాజరై, మాట్లాడారు. ప్రాజెక్టు రిపోర్ట్‌లో నూతన విధానాలు తదితర అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, సత్యవరప్రసాద్, జ్యోతి, రంజిత, లింగన్న, సుమలత రంజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కవి ప్రభాకర్‌రావుకు సన్మానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని తెలుగు వెలుగు సమాఖ్య కార్యాలయంలో మంగళవారం కవి మేడిచర్ల ప్రభాకర్ రావును సమాఖ్య సభ్యులు న్మానించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మేడిచర్ల ప్రభాకర్‌రావు రచనలను ప్రశంసించారు. సభాసమ్రాట్ వీపీ చందన్‌రావు, సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, చిరంజీవాచార్యులు, జనగామ చంద్రశేఖర్ శర్మ, శ్రీనాథ్, శ్రీముఖి ఉన్నారు.

ప్రభుత్వ బడిలో గ్రాడ్యుయేషన్ సెర్మనీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించారు. ఈసందర్భంగా సెర్మనీ సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. దేశ్ పాండె ఫౌండేషన్ కాకతీయ స్టాండ్ బాక్స్ ఐఈపీ మధు, ట్రైనర్‌శ్రీలేఖ, ఉపాధ్యాయులు అనిత ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీనివాస్‌రావు, యాదగిరి, వెంకట్‌రామ్, సునిత, మాధురి, పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ల అద్దాల పంపిణీ

నిజామాబాద్‌రూరల్: ధర్మారం(బి) జెడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో కీ.శే. గోపాలం నరసింహారావు–కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు విద్యాసాగర్‌రావు కంటి అద్దాలు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు రామకృష్ణారావు, రాజేంద్రకుమార్, విక్రమ్, శ్రీకాంత్, వినోద్, ప్రశాంత్, సుజాత ఉన్నారు.

కొనసాగుతున్న పది పరీక్షలు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా కొనసాగాయి. గుండారం గ్రామంలోని పరీక్ష కేంద్రంలో 233 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్ర ఇన్‌చార్జి రామ్మోహన్ తెలిపారు.